# అంతరించిన వటవృక్షం

**కవికొండల వెంకటరావు**

అది యొక మహావృక్షం. మఱ్ఱి చెట్టు కాదు మద్ది చెట్టు కాదు. బూరుగు చెట్టు కాదు. దాని పేరు నాకు తెలియదు. అక్కడున్న వాళ్లెవళ్లూ చెప్పలేక పోయినారు. అయినా గానీ దాని స్వరూపం చాలా పెద్దది. చాలా విస్తారమైంది. ఎత్తు ఇరవై నిలువులు. వలం కొమ్మలు విడిచి కైవారం కొలిస్తే రావణాసురుడి ఇరవై చేతులు చాలవు కౌగిలించుకోడానికి. పూలు చూడ్డొస్తే నీళ్లలో కనబడే పద్మాలకు, మెఱకను బొడమే బ్రహ్మదండిపూలకూ మధ్యస్థపూవులుగా వుంటాయి. నఱికితే వేయి వేటులకైనా తెఱగని వంటచెఱుకు. ఆంజనేయులుకూడా ఊపచెఱుకలేని మొదలు. ముళ్లుకూడా అక్కడక్కడున్నాయి ఏదుపందికున్నట్టు. ఆకులు అతి పచ్చా అతి చిక్కనా. ఆకారానికి కర్రపెండల పాకుల్లాగుంటాయి. కాని ఒకదానిమీదొకటి, సూర్యకిరణాలు కూడా దూరేందుకు సందు లేకుండా, అలా రాంభజన పెమ్మ కొమ్మల్లాగుండడం చేత, అంతరువులుగల మేడెక్కుతూన్నట్టే చెట్టు కెగబ్రాకుతూంటే! అసలు ఎగబ్రాకే వాడంటూ ఒకడుండాలి. మఱెన్నీ గ్లోబులు వ్రేలాడేలా వ్రేలాడి పొడుచుకొచ్చే మొగ్గ దానిది. కాయ లెల్లావుంటాయో కనిపెట్టడానికంతలోనే పెద్దగాలీ వాన వచ్చేశాయి. చెట్టువంక చూస్తూవుంటే, చెట్టంతా రివటలాగ ఊగిపోతూవుంది. టప టపా చినుకు పైనుండి పడసాగింది. దాని మొదట అలికివుంది. అక్కడి సామా నిక్కడకు ఇక్కడి సామానక్కడకు, ఎక్కడెన్నా పొడి జాగా ఆ చెటు చూపించదా అని, ఆ చెట్టుకో తొఱ్ఱైనా వుండకపోతుందా అని, సరుకూరికే సర్దుతూవుంది ఒక జరఠ.

నాకెన్నాళ్లనుంచో ఆలోచన "ఆ వృక్షరాలా వృక్షాన్ని అసలు విడిచిపెట్టి ఏ కొండకైనా పోకూడదా? ఎంత వర్షం కురిసినా దాని క్రిందనే తనువు తడుపుకుంటూవుండేను!" అని. కాని కనిపెట్టే అవకాశం ఎన్నడూ ఆవఱకు కలుగలేదు. ఆనాడు కలిగింది. వర్ష మతిజోరుగా కురుస్తోంది. గాలి మరీ విసురుగా వీస్తోంది. ఆకాశం నల్లని మబ్బును త్తరించి మెఱపునీతికై యున్ని పోయని.

"వరదకు తోడు వానా?" అంటూ ఏదో నసుకుతూవుంది, అంత ఇదిలోను తానో పరాయి సణుగుపరామర్శిస్తూ. "ఈ పంచను వండుకోండి! ఆ పంచను పండుకోండి అని అంటేవాళ్లసొమ్మేంపోయింది? పక్కనున్న వెలమవారుసయితం అన్నారే ఈ చిక్కప్పు డెక్కడకు పోతారు. ఆ పాశం నోగెట్టు కనలేకపోయిందే నామరల? మళ్ళీ మెఱక వీధినుంచి" అని ఒకటే సణుగు ఒకటే గొణుగు రస్తా అమ్మట్రపజమున్న. కాని ఈ ముసిల్ది ఆ సణుగుపరామర్శిస్తూనువుంది, చేలి పోయిన గాజుబుడ్డి తీస్తూనూవుంది, కారి పోయే రేకు దబ్బాయూస్తూనువుంది. వాన! వాన! వాన! ఉహూహూహూహూ! అంటూ వణికి పోతూనూవుంది.

"ఏమి అమ్మా వరదకు ముందే వచ్చివున్నట్టున్నావు ఈ చెట్టుక్రిందకు నువ్వు?" అని అడుగుదాం అని నాకు ముందు తోచింది కాని ఆమె యొక్క ఆ అవస్థలో అడిగితినా ఆమెకు అండపోగొట్టిన వాణ్ణి అవుతానేమో అని భయంవేసింది. ఇంతకూ నేచూసిన ముసిల్ది ఆ నాటి దెవర్తో ఈ నాటి దెవర్తో? ఈమె నిజంగా వరదబాధితకావచ్చు" అని అనుకున్నాను.

"నీ యింటికంటా వరదవచ్చిందా? నీ దెక్కడ అసలు కాపురం? నీ యిల్లు కూలి పోయిందా?" అని మంచి వుద్దేశ్యంతో నే నడిగినా ఆమె అదో ఓఘాయిత్యపు శాపంలా అర్థం చేసుకుని ఎక్కడ తిట్టి పోస్తుందో అని భయంకూడా వేసింది.

ఇంతకూ ఝుంఝూమారుతం, మత్తుగోలు పుటూ వుంటే మొత్తేస్తూవుంది వాన! అంత చెట్టూ అంతరాళంలో శివాడుతూవుంది. వ్రేళ్లవంక చూచేని భూమి పగుల్లేదు. చెట్టు వ్రేళ్లన్నీ మట్టిలోనే కప్పడివున్నాయి పైనున్నవల్లా ముసిలిదాని కాలివ్రేళ్లు చెట్టు చివళ్లు చూచాను. చిఱుగలేదు. తెఱుగ లేదు. ముసిలిదాని చేతివ్రేళ్లు మాత్రం బడలి బక్కగావున్నాయి, ఒక కొమ్మను వ్రేలాడగట్టిన ఉట్టి ఊడిపడిపోకుండా పట్టుకునే ఉద్యమంలో! తక్కినవన్నీ


## దసరా సంచిక

దసరాపండుగ పురస్కరించుకొని ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక అక్టోబరు 14-వ తేదీ సంచికను పిల్లల ప్రత్యేక సంచికగా ప్రచురిస్తున్నాము. రియల్ ఆర్ట్ పేపరుపైన ఆకర్షణీయమైన త్రివర్ణ ముఖ చిత్రంతో, పిల్లలు పోటీకోసం పంపిన కథలు, గేయాలు, పలు చిత్రాలతో, పిల్లలకోసం ప్రత్యేక రచనలతో పత్రిక ప్రచురించబడుతున్నది.

**వెల మామూలే 4 అణాలు.**

**ఇప్పుడే విూ ప్రతులను రిజర్వుచేసుకొనండి.**

ఏమైనాసరే ఉట్టి తెగకూడదని ఆమె వాంఛితంలా తోచింది.

అయినా, వాన ఎక్కువైన కొద్దీ గాలి ఎక్కువైనకొద్దీ; చెట్టు ఊగిసలాడే వెస వెలితిలో ఆమెను ఒక ప్రశ్న వేయ బుద్ధి పుట్టింది. "రేత్రి నీ కూటిమాటేమిటని?" ఆమె దూరాన్నే వానలోనే ఎన్నటికి ఆటిపోని నెగడిమంటలాంటి ఒకానొకమంటను చూపి, "ఆరుబయట, ముందు, వాన రాక ముందు, రానేసి రగులబెట్టి ఎసర డేశాను. ఇంతలోకే ముమ్మరంగా దిమ్మన కొట్టి కురిసేస్తూవుంది వాన! దేని ఋతుధర్మం ఏది మానుతాది? అదిగో మంట పోయికింద, గాలిచాటుగా జల్లుచాటుగా పొయిగడ్డలమర్చేనేమో భగభగ భగ్గున అగ్గి, గాడిలో వాడి సూపినట్టు దేదీప్యమానంగా వెలిగిపోతూంది ఎసరు కళ కెళామంటూ శబ్దిస్తూవినవస్తూవుంది వింతగావిను," అంటూ ఉట్టిమీదనుండి గుప్పెడు ఎఱ్ఱబియ్యం పట్టుకువెళ్ళి ఆ ఎసటిలో పోసింది "అవి కాన! నాకూ వాళ్లకూ మాపటికి గంజికి!" అంది తిరుగవచ్చి తడిసిపోయిన నెఱసిన జుట్టు ఆరబెట్టుకుంటూ. ఎఱ్ఱటి బియ్యం పట్టుకు వెళ్ళింది అని ఎల్లా అనగల్లానూ అంటే, ఒక గింజ నల్లనిబాడిలో పడింది —చెట్టుక్రింద చెట్టు మొలవదు, ఇంతకూ అది బియ్యపు గింజ, వండితే ఉరవవాలిగాని మొలకలా కాదు "వాళ్లంటూవున్నావు! నీవు కాక నీ తిండిలో వంతుకువచ్చే వాళ్లింకా వున్నారా?" అన్నాను "ఉంగు! ఈ చెట్టుకో తొఱ్ఱవుంది నేను చూడగల్లాను నెమకులాటలో! ముందు తొఱ్ఱలో వఱ్ఱ బుఱ్ఱ పెట్టనియ్యి, వఱ్ఱనీళ్లు కారినా మళ్ళి తొంగోడానికి జాగా కనిపించదు" అంది "ఈ కసపిస మానే నేలమీదింకా ఈ రాత్రి తొంగోవాలనే నీయూహ?" అని అడిగాను. "బాబా వరదబాధితులకు వకలక్ష రెండు లక్షలు మూగులక్షలు అంటూ కోటాను కోట్లయ్యేలా నిధులు ఏర్పరిచి, "లోనులు"గా, హాట్ మెంట్లుగా, 'అంగీలు లుంగీలుగా' హావల్దార్ల చేత సుబేదార్ల చేత పంచిపెట్టిస్తున్నారు నాకు నాటికి నేటికీ ఇల్లూ లేదు వరదా లేదు. నే నేరకం బాధా ఒకటి కెలుకపరచింది లేదు ఈ మొక్క ఎలా అయితే పెరిగిందో అలా పెరిగాను పిఫుగావున్నప్పుడు నాయీపుసూడని, పాప మొల్లని పసుముకుజ్జసులేదు దీపం పెట్టి ఎరుగను. నా జీవనం నూటొక్క యేడుగా వొంటి తీగ విూటించాను ఈ చెట్టు క్రిందే, దాని పెంటదినికే తుగుస్తూ, కంటెగూర్కగంటూ, అనుకుంటూ ఆరుబయట పొర్ల్యట్టుక, పొగఅంతా పోలానికి, సెగ అంతా నాకు అన్నట్టు, ఆనందం పొందేను. ఈ మన్యను వరదవచ్చిందటగానా మానుకు తగు లేదు ఆసాని నాదిమన్నెంమెఱక అయితే కొత్తగా గట్లొయ్యడానికి, పారలేసుకు, గడ్డపారలేసుకు ఉప్పరులు వచ్చేరు, గుంటూరోళ్లో, నెల్లూరోళ్లో వాళ్లవూళ్లోను వాళ్లకిళ్లు లేవంట. వాళ్లవూళ్లోను వాళ్లకు పెళ్లాలు లేరంట. ఆలాంటి రికామీ గాళ్లిద్దరు, కవలల్లా ఒకడు బుజాన్ని పారేసుకు ఒకడు బుజాన్ని గడ్డపారేసుకు నా వైఖరి చూచి ఈ పొద్దే చేరమాకుకున్నారు వాళ్లు రోజా సేరు బియ్యం తేవడానికి, నేను మాపులు గంజికాచి పోయతానికి" అంటూ గొడవలాగు నుడవజొచ్చింది వానధాటి తగ్గిన కొద్దీ ముసిలిదాని గొంతు ఖంగు ఖంగునా వీనుల్లో మోగింది ప్రాయంలో వుంటే పల్లెకత్తెమ్మకు వాళ్లతో మచ్చిగ్గా వుండేదే కూడా కూడా!

దూరాన్నే ఆచ్ఛాదన లేక, ఆర్భాటం లేక, నల్లని శరీరం, నడుమునో పంచె ముక్కు, బుజాన్ని వాళ్ల పనిముట్లు-ఆ వయసు వాళ్ళిద్దరూ రావడం గన్నాను "మరి వాళ్లు తెచ్చే బియ్యం రేపటికా?" అన్నాను. "బియ్యం బియ్యం! ఆళ్లకెవరిస్తారు? రొక్కమే తెచ్చేరులాగుంది!" అంది ముసిల్ది. వాళ్లు దాని చేతిలో చెరో అర్ధరూపాయపడేసి చతికలపడేలో—నేను మరి అక్కడ వుండడం మంచిది కాదనుకున్నాను వాన వెలిసింది. గాలీ తగ్గింది పొయిమీగున్న అబకమీది తబిశె ఉబికుబికి పడిపోతూవుంది

"గంజైతే కుసింత పొయ్యి! వఱ్ఱుందా ఉప్పుందా?" అని అడిగేరు ఉప్పర్లు. ఉప్పు వానకు కరిగి నీరైపోనాది వఱ్ఱ తొఱ్ఱలో వుంది గంజి అయ్యేని! నావో గుప్పెడు 'ఎలుడా' బియ్యంవుంటే, ఒంటిపట్టు వెసల్లో పోశాను," అంది "బతికించావు మామ్మ!" అన్నారు, వాళ్ళిద్దరూను "గంజే పూష్పమా? కడుపునిండే పొలమే పూడ్చమా మాం వుప్పరులం. గండిలు పూడ్చడానికే పుట్టాం! ఉప్పు మా పేరులోనే వుంది. సప్పనైతే అయిందిగాని పచ్చ్వాకూడంత వెచ్చెచ్చగా వుంద—ఇంకా కుసింతగంజి పొయ్యి!" అనే వాళ్లవూసు నేను వారి నుండి దూరమయ్యేలో, 'హారన్' కొట్టినట్టు వినవచ్చింది

నా మనస్సులో ఒక మాదిరి మాంద్యం బయలుదేరింది కష్టపడేవానికి ఇల్లు కట్టముందు ఇవ్వాలా? నష్టపోయిన వానికి పుష్టి గొలపాలా? నష్టపోయినవాడొకప్పుడు కాకపోతే ఒకప్పుడన్నా నవనాగరికత ఎరిగున్నవాడు వీడసలే ఎఱుగడు, వీణ్ణి చూచే దెవరు?" అని అనుకొంటూ, అంతులేని రాజమార్గాన్నే నడిచేను దాని చివర స్వర్గముందా అన్నట్టు! ★




కేశ సంపదకు
రీటా
హిందూ దేశమంతటా దొరకును

రవి గ్లిసరిన్ సోపు



రవి గ్లిసరిన్ సోపు అన్ని కాలములలో వాడదగినది. శరీరమును మృదువుగాను, కాంతిగను ఉంచును. సోల్ ఏజంట్లు:-
ది న్యూ స్టార్ & కో., మద్రాసు 21.

క్రాస్ వర్డ్సు వారపత్రిక మురళి
R M D C పోటీలకు, శ్రేష్టమైన తెనుగు తర్జుమా నిశితవిమర్శన పత్రిక అన్నిచోట్ల ఏజంట్లు కావలయును శాంపిల్ కాపి 3 అణాలు (స్టాంపులు) ఎడిటర్ "మురళి" పలమనేరు (చిత్తూరు జిల్లా)

కుష్ఠు ★ బొల్లి
వగ్గిరా మేహామచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాట లాగు ఉచితం. జి వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి